12995

పీఠిక.

శ్రీమన్మహా మండలంబున గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా శ్రీచందలూరు పురంబునందు చల్లావారి గృహంబున జగన్మాత శ్రీమహాలక్ష్మమ్మ నామంబున వెలసి భక్తుల కోరికెల నెఱింగి వర్తమాన కాలంబున శ్రీచల్లా లక్ష్మీనారాయణ శాస్త్రిగారి వాక్కునందుండి వరంబులొసంగుచుండుటంబట్టి ప్రతిభార్గవాసరంబునను అనేకులు భక్తులచటికి కరుదెంచి కామితార్థంబుల బడసి సంతుష్టాంతరంగులై వారివారి స్వస్థానంబుల కరుగుచుండిరి శ్రీమహాలక్ష్మమ్మ గారికి ప్రతివత్సరంబునందును శ్రీఅమ్మగారి అనుజ్ఞ అయినప్పుడు నవదినసంబులు కొల్పులను నామంబున శ్రీలక్ష్మీనారాయణ శాస్త్రిగారు మహోత్సవము సాగించుచుండిరి ఆ మహోత్సవము వర్ణనాతీతము. ఏతన్మహోత్సవమున కనేకవేల జనంబులరుదెంచి ఇష్టకామ్యార్థసిద్ధిని బొంది మహోత్సవము నీక్షించి ధన్యులగుచుండిరి వేయేల సంకల్పమాత్రంబున భక్తులకోర్కెలీడేర్చు శ్రీచందలూరు మహాలక్ష్మమ్మ గారియందు బాలుడనైన నాకుగల భక్తిశ్రద్ధలచే అల్పజ్ఞుడనయ్యు "చంద్రునకు నూలుపోగన్న సామ్యమున" నీ శతకంబు రచించి శ్రీతల్లిగారికి సమర్పించి దేవిగారి అనుజ్ఞచే అచ్చువేయించుచుంటిని ప్రథమముద్రణమున వేయించిన 500 ప్రతులు అనతికాలముననే ఖర్చుపడినందున శ్రీదేవిగారి పూజావిధాన సీసమాలిక, పంచరత్నములు వగైరా మరికొన్ని చేర్చి శ్రీదేవిగారి అనుజ్ఞననుస

రించి పునర్ముద్రణము చేయించుచుంటిని గాన ప్రాజ్ఞులె
క్షీరోదకంబులనుండి హంసక్షీరంబునే గ్రహించునట్లు త
లను పోనాడి ఒప్పులనే గ్రహింతురు గాకయని ప్రార్థిం
చున్నాను.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

ఇట్లు బుధజనవిధేయుడు,

పోలవరం సుందర వెంకటశేషాచలపతిరావు

పోలవరం 20—1—30





ఓం

శ్రీచందలూరి మహాలక్ష్మమ్మ దేవతాభ్యోనమః.

చందలూరు మహాలక్ష్మమ్మ శతకము.

———:0:———

క॥ శ్రీదేవి త్రిజగంబుల
కాధారమునీవె కావె కామునిజననీ
మోదంబున ననుఁబ్రోవుము
మాధవుసతి చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧

క॥ కమలముల వైరి చెలియల
సుమశరు గన్నట్టిజనని సుందరవదనీ
కమలాక్షి కమలాలయ
మముదయగను చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౨

క॥ శారదవిభుజన కుండగు
నారాయణు దేవువక్ష మందుండియు వే
మారక సుజనుల బ్రోచెదు
మారజనని చందలూరుమహాలక్ష్మమ్మా॥

క॥ ఉరమున నీవుండగగద
హరికిఁ గౌరవమువచ్చె నంబుజపాణీ
సరగున నే పూజించెద

క॥ అనుదినమును నీధ్యానము
ఘనముగనే జేయుచుందు కమలముఖి నీ
వనుమానము లేకను నా
మనమున నిలు చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౫

క॥ తామర కమలనివాసిని
సామజ వరదసతి దుగ్ధ సాగరపుత్రి
పామరులని కృప చేసిను
మామనవిని చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౬

క॥ పదునాలుగు భువనంబులు
నుదరంబున నుంచిసృష్టియు స్థితిలయముల్
ముదమున జేయుచు నుందువు
మదనుజనని చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭

క॥ ధర కలియుగంబునందున
పరమేశ్వరి పాపహారి భక్తుల కెల్లన్
కరుణతో మోక్షంబివ్వను
మరివెలశిన చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౮

క॥ హరియేయే యవతారము
ధరదాల్చిన నీవునన్ని దాల్తువుగాదే
కరుణాలవాల కమలజ
మరుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౯

కం॥ భూతలమున దశరథునకు
ధాత్రిజనకు ముదయమందధాత్రిని నీవున్
సీతవై రాముని జేరిన
మాతా శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦

కం॥ యాదవవంశంబునహరి
మాధవుడై జననమంద మరి రుక్మిణివై
శ్రీధరు వివాహమాడిన
మాధవి శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౧

జంబుద్వీపంబునన్
అంబుజముఖి జనులకెల్ల యఖిలేప్సితముల్
అంబావాసగనుండుగ క్షే
మంబుగ శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా ౧౨

కం॥ చల్లావారి గృహంబున
కొల్లగ భక్తవరులెల్ల కోరిన వరముల్
మెల్లగ దయచేయుటకృప
మళ్ళిగదా చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౩

కం॥ మరియేకావ్యంబులనే
సరిగను జనువంగలేము సాగరపుత్రీ
కరుణించియు శతకంబును
మరిముగించు చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౪

కం॥ అన్నియు నాంధ్రంబుననే
వున్నవిగద సంస్కృతమున నొకటైననులే
కున్నవని కోపగింపక
మన్నింపుము చందలూరు మహాలక్ష

క॥ మరియిది కలియుగమగుటను
పరిపరివిధముల మనస్సు పరుగిడుచుండున్
కరుణించి నీదుభక్తి ని
మరిగుదుర్చు చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౬

క॥ యెన్నెన్నో వత్సరములు
మున్నుతపము చేసి కనిరి మునివరులిపుడే
మున్నదొక వారమునకే
మన్నింతువు చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౭

క॥ పానకమును వడపప్పును
దానవగురు వాసరమున తల్లీనీకున్
నేనునీ వేదన జేతును
మానక శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా ౧౮

క॥ గంగను తలదాల్చిన సా
రంగధరుని వినుతుపత్ని రామామణి నే
రంగుగ పూజించెద శ్రీ
మంగళాంబ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౯

క॥ అరిషడ్వర్గంబులనా
దరికినిరాకుండ జేయు ధాత్రిజనని సు
స్థిరముగ గొలిచెద నేనర
మరలేకను చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౨౦

క॥ శ్వేతాంబర ధారీ
యాభూతలిని సహస్రకంఠు బొలియించినని
న్నేతీరున గొనియాడుదును
మాతా శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౨౧

క॥ యిల నష్ట మదంబులనో
జలజాసని అంటనివరు జాలము జేలా
పలువిధముల ప్రార్థించెద
మలివేణీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౧

క॥ యేయేవిధముల నిన్నును
బాయక పూజించునట్టి భక్తుల కెల్లన్
ఆయా కోరికలిత్తువు
మాయమ్మా చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౩

క॥ సూనశరు గన్నజననీ
గానము గదనీదుసాటి గలవేలుపులన్
నేనెప్పుడు నీసేవను
మానను శ్రీచందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౪

క॥ దోషము లెంచకువాపై
భాషాసతి ప్రియుని జనని పద్మాక్షీ యో
శేషశయుని నీమహిమల
మాషలుగద చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౫

క॥ కొందరు గౌరియనుచుమరి
కొందరు వాణియని కొందరిందిరయని ని
న్నందరు దలచెదరుగ సుమ
మందిరశ్రీచందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౬

క॥ ధరతత్వ కోవిదులు ని
న్నరయగ మరిముక్తి కాంత యందురుగద ఓ
పరమేశ్వరి దురితారీ
మరుజనని చందలూరు మహాలక్ష్మమ్మా ౧౭

క॥ మాయయను తెరనుగప్పియు
బాయక జనులకడనుండి బయలు పడకనే
హాయిగ నుందువుగాదే
మాయమ్మా చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౨౮

క॥ ఆమాయను నమ్మకనుర
ప్రేమంబున నిన్ను దలచు ప్రజలకునెల్లన్
క్షేమముగ మోక్షమిత్తువు
మామాతా చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౨౯

క॥ చారుమతి యనెడు కన్యకు
సారసముఖి వాంఛలెల్ల సరిగనిడితివో
క్షీరవారాశి పుత్రి
మారజనని చందలూరు మహాలక్ష్మమ్మా॥ 3౦

క॥ ధరరుక్మిణివై యుండగ
హరికిని నొకతులసి దళము అర్పించియు
ఆగిరిధరుచే మెప్పొందిన
మరుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ 3౧

క॥ మరిలంకా పురమందున
అరుదుగ శాంకరీయటంచు నందరు నిన్నే
మరకను పూజింతురు వో
మరుజనని చందలూరు మహాలక్ష్మమ్మా॥ 3౨

క॥ గాలియాహారు స్త్రీయనీ
పాడకడలిపట్టి పరమపావనిరో స
న్నేలుము తామరపువ్వుల
మాలికగల చందలూరుమహాలక్ష్మమ్మా॥ 33

క॥ తాతిజనని ఖ్యాతిగ యీ
భూతలమున వెలయుభువన మోహినిజగతిన్
నాతరమా నిను బొగడను
మాతా శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౩౪

క॥ త్రికళగజన్మించియు మరి
ప్రకటితముగ ముప్వ్రయ్యా పావనిమీలో
నొకరుమహిషుమర్దించిన
షఃరారీ చందలూరుమహాలక్ష్మమ్మా। ౩౫

క॥ బంగారు కమలమందున
శృంగారంబుగ వసించుశీతాంశుముఖీ
రంగుగను దయజూపుచు
మంగళగిరిచందలూరు మహాలక్ష్మమ్మా॥ ౩౬

క॥ త్రేతా యుగమందునమరి
సీతాదేవివయి పవనసుతునకుతత్వం
ప్రీతితో నుపదేశించిన
మాతాశ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౩౭

క॥ కనకంపు పూలమాలిక
లనుమెడను ధరించుజనని లలితావినునే
ఘనముగ ప్రార్థించెదనా
మనముననిలు చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౩౮

క॥ రెండవయుగమున శత
కంఠుండను యా దనుజవరుని ఖండించినఓ
అండజవాహనుసతి శశి
మండలముఖి చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౩౯

క॥ బృందారకులును దనుజులు
మందరగిరి చేతకడలి మరిదరువగనీ
వందుదయించియు హరియుర
మందుండిన చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౫౨

క॥ వందనమిదె గొనుమిందిర
మందరగిరి ధరునిరాణి మమునేలవె యా
నందంబుతోడ సరసిజ
మందిరశ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౫౩

క॥ యెన్నన్నో కోరికలను
పన్నుగ కోరినాడ పద్మదళాక్షీ
నన్నుదయ జూచిసతతము
మన్నింపుము చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౫౪

క॥ భండాసురుడను దనుజుని
భండనమున సంహరించి భక్తులసురలన్
దండిగ రక్షించినశశి
మండలముఖి చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౫౫

క॥ గాయత్రీ యనినిన్నును
బాయక విప్రవరులంత భక్తిని జపముల్
చేయుచు నుందురు గదవో
మాయమ్మా చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౫౬

క॥ రాక్షసమర్దని యిందిర
దాక్షాయణి కనకదుర్గ ధనల
యాక్షితినిను గొలిచెద ప
ద్మాక్షి శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౫౬

క॥ విద్యా ప్రదాయినీ హరి
మధ్యము సుర సిద్ధ సాధ్య మనుజాలాదిగా
విద్యాధర వందితపద
మధ్యాత్మిక చందలూరు మహాలక్ష్మమ్మా! ౫౮

క॥ డోలాసురుడను దనుజుని
బాలా కదనమున దృంచి పాలించవెయా
వేలుపుల పసిడిపూవుల
మాలికగల చందలూరు మహాలక్ష్మమ్మా! ౫౯

క॥ పరమేశ్వరి యిరుగడలను
మరిశంఖము చక్రమెపుడు మాతా నీకున్
సరసంబుగ నమరునుగదె
మనుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా! ౬౦

క॥ కోటిదిన కరులతోలు కి
రీటము దాల్చితివి గాలి మేశరిశయనీ
దాటిగ వేదంబులునీ
మాటలెగద చందలూరు మహాలక్ష్మమ్మా! ౬౧

క॥ బాలభాస్కరుని బోలిన
మాలలు మెడనిండ గలవు మాతా నీకున్
చాలగ మరి కరములనును
మాలికలుగ చందలూరు మహాలక్ష్మమ్మా! ౬౨

క॥ గరుడగమని సురరక్షణి
దురితహారిణి హరికి ప్రియమదూతవు గదవో
కరుణాలవాల కమలజ
మరుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా! ౬౩

క॥ సనకసనందను లాదిగ
మునిపుంగవు లందరెపుడు మురహరుపత్నీ
ఘనముగ ప్రార్థింతురు నిను
మనమున శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౬౪

క॥ వింజామర లిరువైపుల
కంజోద్భవి వేయుచుండ్రు కమలముఖీ నీ
కంజలి జేసెదనను ప్రే
మంజూడుము చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౬౫

క॥ కంచిని కామాక్షమ్మవు
పంచశరునిగన్న తల్లి పరమేశ్వరిని
న్నంచితముగ పూజింతురు
మంచిగ శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౬౬

క॥ శ్రీశైలంబున నిన్నే
వాసిగ భ్రమరాంబయనుచు వచ్చియు జనముల్
చేసెదరు పూజలను ప
ద్మాసని శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౬౭

క॥ ధర కాశీ పురమందున
మఱియు విశాలాక్షియనుచు మాతా నిన్నే
మరకను కొనియాడుదురో
మరుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౬౮

క॥ కనకదుర్గాంబ యనుచును
ఘనముగ బెజవాడయందు కమలముఖీ నీ
వును వెలశి జనుల బ్రోతువు
[illegible]సంభవి చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౬౯

క॥ ఖ్యాతిగ నవరాత్రంబులు
ప్రీతిఁ గొల్పులనుగొల్చిరి జగతిని నే
జేతునునీ పూజనలో
మాతా శ్రీచందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭౦

క॥ బాలాయటంచు మరినిఁ
చాలగ త్రిపురాంతకమున సజ్జనులెల్లన్
మేలనిగొలచెద నటప
ద్మాలయ శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭౧

క॥ జాగింట కొట్టినప్పుడు
బాగుగ ఓంకారమనుచు పలుకునుగద ఓ
సాగరపుత్రీ నీవే
మాగతియగు చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭౨

క॥ కనకవల్లి దేవియని
మనసిజు గన్నట్టి జనని మరితిరువళ్ళూ
రనుపురమున నినుదలతురు
మనుసంభవి చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭౩

క॥ అలివేలు మంగ మాంబని
యిల శేషాచలమునందు యిందిరనిన్నే
కొలుతురుగా కమనీయ క
మలముఖి శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭౪

క॥ శ్రీరంగనాయకమ్మని
శ్రీరంగ క్షేత్రమందు చెలువుగనిన్నే
మారక దల చెదరుగ ఓ
మారజనని చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭౫

క॥ యిందిర త్రిభువన పోషణి
బృందావన లోలుపత్ని భ్రూమధ్యమునన్
సుందరముగ నుండెడు జన
మందారము చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭౬

క॥ సురగరుడోరగ విద్యా
ధరకిన్నర సిద్ధసాధ్య ధాతమునిజనుం
బరయగ నిరూపంబులై
మరుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭౭

క॥ వేదవిప్ర నటులుకులుత్రిని
మోదంబున సిరులొసంగి మురహరిఅల్లే
మాడగు పూజలగొని మ
మ్మాదరించు చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭౮

క॥ ద్రౌపది సభలోదలవగ
బ్రోవలేద వలువలిచ్చి పురుషోత్తమునుక్
నీవటులె మమ్మునేలుము
మావందని చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౭౯

క॥ ధరభృగు వారంబునని
న్నరుదుగ పూజించుజనుల కన్నికోరికల్
కరుణతో దయ జేతువునో
మరుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౮౦

క॥ గోవర్ధన గిరినెత్తియు
గోవులగోపకుల గాచె గోవిందుడుమున్
నీవునటులెమము దయగను
మావందని చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౮౧

క॥ మేలనుచు కాళిదాసో
బాలావిద్యయని వేడ పదపడిజననీ
చాలగ నొసగితివిగద
ద్రాయ శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥

క॥ వరభద్రాద్రి చలమందున
పరమేశ్వరిరామచంద్ర పక్కనసీవే
ధరణిజ యనగనునిలచిన
మరుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా॥

క॥ వనజజు ప్రపంచసృష్టికి
ఘనముగ బోషించహరిని కడ తేర్చులకా
మనసిజ హరునిల్పినదే
మనుసంభవి చందలూరు మహాలక్ష్మమ్మా

క॥ వారాసిని జనియించిన
కారణమున గంగజనని గదనీకును యో
సారసలోచన యిందిర
మారజనని చందలూరు మహాలక్ష్మమ్మా॥

క॥ హరిపాదోద్భవ యగుటను
అరయగ గంగకునుతల్లి వమ్మా నీవుగ
గిరిధరుప్రియ పత్నియో
మరుజనని చందలూరుమహాలక్ష్మమ్మా॥

క॥ అందుననెతల్లి తల్లని
యిందిరనిను బిలతురమ్మ యీవిధమునయా
నందము నీచరితమునుమ
మందిరశ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥

క॥ సావిత్రి యనెడుకన్యయు
భావంబున నిన్నుదలచి పతిప్రాణములన్
వేవేగ బడయ లేదా
మావందని చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౮౮

క॥ ధరలో భండాసురునిన్
మురినీవువధించి నపుడు మాతామీకున్
జరిగిన సమరముచిత్రము
మరుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౮౯

క॥ సోమకుడాదిగ దనుజుల
నామూర్ఖుడు బంకనీవు నందరిహరిచే
భూమింగూలగ జేసిన
మామాతా చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౯౦

క॥ అంతట నానీచాత్ముడ
వంతలోన ద్రుంచితివిగ వారిజనేత్రీ
యెంతని వేడుదునీమహి
మంతయుశ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా ౯౧

క॥ నీకన్న యన్యులెవ్వరు
ప్రాకటముగ జనులబ్రోవ పరమేశ్వరియో
పాకారి వందనిహే
మాకారిణి చందలూరుమహాలక్ష్మమ్మా॥ ౯౨

క॥ యెన్నెన్ని జన్మలెత్తిన
నిన్నే మది దలచునటుల నీరజనేత్రీ
క్రన్నన దయ జేసియుమరి
మన్నించుము చందలూరు మహాలక్ష్మమ్మా ౯౩

క॥ యెంతని కొనియాడుదునీ
వింతలు జగమంతనిండె వినుమాతల్లీ
కంతుజనని శ్రీరమనీ
సంతతి నినుతి చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౯౪

క॥ పరమేశ్వరి దురితారీ
మురహరి పట్టంపురాణి ముదమున నిన్నే
మరకను గొలిచినవారిని
మరిబ్రోతువు చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౯౫

క॥ హైమవతి దుర్గ గౌరీ
కౌమారి కపాలనేత్రి కాత్యాయనినీ
పేర్మితో దలచెదరుగ వ్రా
మామాతా చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౯౬

క॥ యెన్నెన్నో నామములను
నిన్నుదలచుచుందు రమ్మ నీరజముఖియో
పన్నగశయనుని సఖినను
మన్నింపుము చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౯౭

క॥ శ్రీరమణీ గయలోని
న్నారయ మాంగళ్యగౌరి నామంబున నే
చేరిపూజించెదరు యే
మారక శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౯౮

క॥ ధరపద్మనాభయోగికి
అరయగ వాయువేగమును యమ్మా నీవు౯
జరిగించితివి గదావో
మరుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౯౯

క॥ ఆమహనీయుడు జననీ
నీమహిమచె పర్వతమున నిశివేళందున్
కౌమారిని శంభునిగనె
మామాతా చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦౦

క॥ శ్రీశైలమునుంచియు నో
వాసవునుతి గంటలోన వారినిచటికిన్
గాశిలకను రప్పించిన
మాసన్నుతి చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦౧

క॥ వనజాక్షి ఆదినారా
యణగారి మనంబునందునను యుండియునీ
వును మనుజుల బ్రోచెదవో
మనుసంభవి చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦౨

క॥ సారససంభవి లక్ష్మి
నారాయణగారి వాక్కునందుండియు వే
మారకజనులను బ్రోతువు
మారజనని చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦౩

క॥ మరియక్షయ వత్సరమున
సరసిజముఖి కొల్వుగొల్వ సంతసిలితివో
పరమేశ్వరి యిట్లుంటివి
మరుజననీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦౪

క॥ నాదర్శన మిచ్చెదనని
మోదంబున బల్కితివిగ మురహరు పత్నీ
నీదయ బాగడగ తరమా
మాధవి శ్రీ చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦౫

క॥ ఎందరో నీ పదభక్తులు
యిందిరనీ పూజజేసి యిహపర సుఖముల్
జెందుచునుండిరిగద సుమ
మందిర శ్రీచందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦౬

క॥ కలియుగ వైకుంఠముగద
జలజాసని యీస్థలంబు జయమున నెప్పుడున్
విలసిల్లును కమనీయక
మలసంభవి చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦౭

క॥ ఎంతాక సూర్యచంద్రులు
వుందురో అందాక శాశ్వతాయుర్వపయిన్
సుందరముగ నిల్పుము శ్రీ
మందారము చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦౮

క॥ ఎన్నెన్ని తప్పులున్నవో
అన్నియునీ దయను జెప్పి తమ్మానాదే
మున్నది గనుక నుదయతో
మన్నింపుము చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౦౯

క॥ యీయష్టోత్తర శతకము
బాయక నీ కర్పణంబు బాలా జేతున్
నాయెడదయ గలిగియుండను
మాయమ్మా చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౧౦

క॥ మంగళమమ్మా యిందిర
మంగళ మంభోజనేత్రి మాతా నీకున్
మంగళము సర్వమంగళ
మంగళమిదె చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౧౧

క॥ ఈయష్టోత్తర శతకము
బాయక వ్రాసె నరులువినిన భక్తి పఠింపన్
శ్రీయును మోక్షంబిత్తువు
మాయమ్మా చందలూరు మహాలక్ష్మమ్మా॥ ౧౧౨

ఇతి
శ్రీచందలూరు మహాలక్ష్మమ్మగారి కందముల శతకము
సంపూర్ణము.

శ్రీచందలూరు మహాలక్ష్మమ్మార్పణ మస్తు॥

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ



చందలూరి మహాలక్ష్మమ్మగారి పూజావిధానము,

సీసమాలిక.

శ్రీదేవియిందిరా శ్రీకమలాలయ
పద్మసంభవ రమా పద్మనయన
భృగువాసరపుపూజ భృత్యులచేగోరు
దయగలతల్లిరో ధ్యానమమ్మ
చందలూర్పురవాసి జలజముఖిభూను
రాలయకమలయా వాహనంబు
కోటికోర్కెలు కానువలేకయొసంగు
యాదిమదేవత యాసనంబు
ఘనశశిలోచని యీశ్వరిజగదాంబ
పరమపావనిగొను పాద్యమమ్మ
భూమధ్యవాసినీ భువనేశ్వరీదుర్గ
హరిహృదయేశ్వరి యర్ఘ్యమమ్మ
పాలకడలిపుత్రి పావనచారిత్రి
యజ్ఞేశ్వరిసకు యాచమనము
శ్వేతవర్ణాంబరి శ్రీరమామన్మధు
జననిపంచామృత స్నానమమ్మ
శాంకరిభ్రమరాంబ శారదనీకిదే
శరణుశుద్ధోదక స్నానమమ్మ
ద్విజునివాకిట్కునుండి దీవెనలనుభక్త
వరులకొసగుతల్లి వస్త్రమమ్మ
ముత్యాలమందిరంబునను గూర్చుండియుండు

కమలాసనివిదిగో శ్రీగంధమమ్మ
రత్నమాక్తికహార రంజితహేమపుష్పాల
హారముల్ మొదలగు నాభరణము
లివిగో శ్రీలలితమల్లెలు జాజిసంపెంగ
పారిజాతంబుల హారమిదిగో
కుంకుమాక్షతలును కోటిపుష్పాలచే స
హస్రనామముపూజలమ్మగొనుము
చంద్రునిసోదరి శార్వాణిపద్మజ
శ్రీపద్మ యిదెగోను ధూపమమ్మ
దారిద్ర్యనాశని ధాతనుగన్నమ్మ
దివ్యతేజశ్శాలి దీపమమ్మ

తే॥ గీ॥ ఇదెగొను మహానివేదన మిందువదన
పరిమళపు తమ్ములంబిదె పంకజాక్షి
కర్పూరపు హారతిదెమమ్మ గన్నతల్లి
మంత్రపుష్పంబు నీకిదె మాకజనని
మన్నమస్కృతులివెగొను మంజువాణి
మంగళారతినీకిదే మంగళాంగి
భుక్తిముక్తులదయచేసి బ్రోవుమమ్మ
చందలూరుమహాలక్ష్మి శరణుశరణు॥

చందలూరుమహాలక్ష్మమ్మగారిపూజావిధానముసీసమాలిక
సంపూర్ణము.

శ్రీచందలూరు మహాలక్ష్మమ్మార్పణమస్తు.

చందలూరి మహాలక్ష్మమ్మ పంచరత్నములు

ఉ॥ శ్రీరమణీమణీ కమల శ్రీపరమేశ్వరి భక్తపాలనీ
సారసపత్రనేత్రి సుమసాయకుతల్లి రమాలలామ యి
ద్ధారుణి చందలూరునను తాను రసాలయ జేరిమానవుల్
కోరినకోర్కెలెల్ల సమకూర్చెడు శ్రీమహాలక్ష్మితల్లిరో

ఉ॥ పాలసముద్రుపట్టి రమ భాస్కరమండల మధ్యవాసినీ
బాల త్రిలోకరక్షణి కృపాజల ధీమరి చందలూర నీ
లీలను జేరి భక్తవరులెల్లను గోరెడుకోర్కెలెల్లబల్
మేలుగనిచ్చి బ్రోచెదవు మేదిని శ్రీమహాలక్ష్మితల్లిరో।

ఉ కొందరు శాంకరీయనుచు కొందరు శారదయంచు నిన్ను శ్రీ
ఇందిరయంచు కొందరును యెప్పుడు గొల్చియు భుక్తిముక్తులన్
జెందుచునుందురమ్మ రమ చిన్మయరూపిణి చందలూరునన్
పొందుగ జేరిమానవుల బ్రోచెడు శ్రీ మహాలక్ష్మితల్లిరో

ఉ॥ కల్లయుగంబునందునను కల్లరిమానవులు ద్భవిల్లుటన్
యెల్లనెరింగి జ్ఞానులుగనే యొనరింపగ బూనినీవునో
చల్లనితల్లి యీభువిని చక్కగ జేరితి చందలూరునన్
పల్లవపాణి దుర్గ రమ పావని శ్రీమహాలక్ష్మి తల్లిరో

ఉ॥ భార్గవి చందలూరునను బాగుగ జేరియు మానవాళికిన్
భార్గవవారపూజలను భక్తిని చేయగ నాజ్ఞనిచ్చియున్
దుర్గతులెల్ల బాపుచును తొందరగా బహుమేలుగూర్చునో
దుర్గనతాత్మపంకజ మధువ్రత శ్రీమహాలక్ష్మితల్లిరో॥

క॥ యీఁపద్య పంచకంబ నె
యోపావనిరత్నమాల నొసగితిగొనుమా
పాపధ్వంసిని కమల ర
మాపద్మజ చందలూరు మహాలక్ష్మమ్మా॥

ఇతి శ్రీచందలూరు మహాలక్ష్మమ్మగారి పంచరత్నములు
సంపూర్ణము.

చందలూరి మహాలక్ష్మమ్మగారి పాటలు, కీర్తనలు.

[౧) మంగళహారతి.

శ్రీరమారమణికీ సిరులిచ్చు తల్లికీ వారిజాక్షికి మారు
నిజననికీ సూరిజన రక్షణికి సురనదీతల్లికీ నీరజాపాణికి కోరికల
రా॥ జయమంగళం నిత్యశుభ మంగళం॥

క్షీరసముద్రింబు చేరిసుర లసురులు గోరికతో అమృ
తంబు కొరకుదరువా చేరియుందుదయించి సిరులు సురపతికిచ్చి
హరియురంబున జేరినట్టిసతికి ॥ జయమంగళం నిత్య ॥

చంద్రునిసోదరికి మునిబృందస్మరణకు సుందరావదనకు
యిందుముఖికీ చందలూరిపురమునందు వెలసినట్టి మందరధరు
సతికి మహాలక్ష్మమ్మకూ ॥ జయమంగళం నిత్యశుభమంగళం॥

కాంభోజి ఆది (౨) (మంగళం దశావతారునకూ)మాదిరి

చందురిసోదరి శంఖుచక్రధరీ మందరధరుప్రియసఖి॥
చం॥

కందర్పజననీ కమలాక్షి యిందూధరు వందితు యుర
మందూనవశించు తల్లి సుందరా వదనీయిందిరాసుర వం
దీతా గోవిందుడిల కృష్ణుండై పుట్ట అందముగా రుక్మిణిదేవివై
పొందుగవిదర్భనందు దయించిన ॥ చం ॥

అమృతముకొరకు అమరులు అసురులు అంబూధిని దరచుచుండ ఆవారాసియం దుదయించిన అమ్మాచందలూరీ పురిలో అమృతనూ వారింటావెలశి అంతానుజనుల కోర్కె లొసగుఆదిశక్తి స్వరూపిణీ అంబాశ్రీ మహాలక్ష్మమ్మా॥ చ॥

పద్మసంభవి పద్మాముఖి పద్మనాభా యోగీమును పర్వాతామునాకు వెళ్లపద్మాలయ నిశివేళాను పద్మాక్షీతీ సూకివెళ్లీ పార్వతీపరమేశ్వరూలా బాగుగా దర్శనమిప్పించిన పరమపావని పాపసంహారీ ॥ చ ॥

ఆదీనారాయణగారును మాధానీ నీమహిమా చేతా ఐను యామములలో మయూరిపట్ణము మోదామూన జేరి అచటమూడు దివసంబులుండి వేదవతినీ దయచేత్రౄటిలో జేర చందలూరునకు ॥ చ ॥

నారాయణి యిపుడులక్ష్మీనారాయణగారివాంఛన జేరి భక్తవరుల కెల్ల కోరినవరంబులిమ్ము మూరజనని నిన్ను బొగడ నేరనమ్మ అల్పజ్ఞుడ భారతి పతిజనని నీభక్తి నాకు దయచేయవమ్మ ॥ చం ॥

లాలితంబుగాను యిలపోలావరము నందునున్న పోలావరం కోటయ్యాఖ్య బ్రోవుమూజననీ నీలావేణీ బాలాలోకా పలినీ నీరాజపాణి పాలాకడలిపట్టి సురపాలిని పద్మాజుతల్లి ॥ చం ॥

(అది) (3) వగువలారా హారతివ్వ రేమాదిరి

శ్రీరమా జయహారతిదె గోనుమా సారసాక్షి వారాశితనయా కోరికతో శ్రీచందలూరునను చేరిభక్తుల కోరికల నొసగూ ॥ శ్రీ ॥

భార్గవారమునాకుతమ పూజాభక్తితో జేసిన నరులాకు స్వర్గసౌఖ్యము లొసగిబ్రోతువు దుర్గావందితుడయిన హరి సఖియా ॥ శ్రీ ॥

చంద్రుసోదరి శంఖుచక్రధరీ బృందావనలోలు నీపత్ని యింద్రునకు శిరులొసగి నాజనని యిందిరా ఓసుజన వందితా ॥ శ్రీ ॥

లాలితంబుగ పోలవరముననూ బాలానివశించియున్నట్టి పోలవరం కోటయ్యాఖ్యునకూచాలదయతో కనులనీయ మా॥ శ్రీ

(పై పాటమాదిరి) (ర) [ఆది]

శ్రీముగారి కట్టణంపురాణి కామునిజనని సుస్రోణి సో మూనీసోదరీనాదు బాములాను పారదోలూమా ॥ శ్రీ॥

పద్మసంభవి పరమపావని పాకారివినుతశ్రీ దేవిపద్మ ముఖి పద్మాక్షి పాపహారి భాషాసతి ప్రియునకు జననీ ॥ శ్రీ॥

శక్తిరూపిణి శ్యామలాదేవీ శాంతమూర్తివి శంఖుచ క్రధరీ భుక్తిముక్తి ప్రదాయనీ దేవీ భువనమోహినీ పురుషోత్త ముసతీ॥ శ్రీ ॥

ధాటిగా శ్రీచందలూరుననూ కోటిసూర్య ప్రకాశినీ వెలశి మాటతప్పక అభయమొసగుదువు మానవులకు మహా లక్ష్మమ్మా ॥ శ్రీ ॥

(పై పాటమాదిరి) (గ) ఆది

తల్లితల్లీ చందలూరుననూ చల్లావారి మందిరంబుననూ కొల్లగాభక్త వరులకెల్లాను కోరినాకోర్కె లొసగూనట్టి ॥ త ॥

యీామణత్రియ మెడలజిమ్ముము శేషశయని నాదోష మెంచాకు భాషాసతిపతీ జనని భావజూనీగ న్నట్టి ॥ త ॥

[illegible] సంభవి [illegible] కర్తాం
గలుగు ॥ జ ॥

[illegible] కోటిసూర్యప్రభా [illegible]
[illegible] ॥ జ ॥

[[illegible]] (౬)

[illegible]
[illegible] ॥ జ ॥

[illegible]
[illegible] ॥ జ ॥

[illegible]
[illegible] ॥ జ ॥.

[illegible]
[illegible] ॥ జ ॥

[illegible]
[illegible] ॥ జ ॥

[illegible]
[illegible] ॥ జ ॥

[illegible]
కోటిసూర్యప్రభా [illegible] జనని ॥ జ ॥

([illegible]) [illegible] పాట (౭)

చండలాంబ పురమున అందముగా చెందగా॥ యిం
దిరా పల్లావారి మందిరంబున చాలా మందికోర్కెలీ సమ
స్త మహాలక్ష్మి నమ్మా ॥ చం ॥

యిరువురూ భక్తూలు సరిగా వింజామరలు మనుజనసే
వేయుచుందురి మామమామనతీ ॥ చం ॥

వారకాంతలు భృగు వారంబుననువచ్చి కోరిగానము చే
యుచుందురి సారసనేత్రి ॥ చం ॥

లాలితంబుగాను పోలవరంబూన పోలవరంకోటయా
ఖ్యు బ్రోచినారమా ॥ చం ॥

(సచివరామున రాజ్యమెల్లను) మాదిరి [ప]

ఇందిరాదేవిశ్రీ చందలూరిలో వెలశె నూఅందరూరండి
వెళ్ళద మాతల్లినిజూడనూ ॥

ప్రతిభార్గవవారమయాను ప్రేమతో భక్తూలకూ అతివేగ
కోర్కెలొసగు ఆశ్రీహరి సఖియగు ॥ ఇం ॥

ఏటేటకోటపూలు వేట్కతో జేయూదురు సాటిలేరి
జగములోనే కోటిసూర్యప్రకాశినా ॥ ఇం ॥

ధరనుశ్రీ పోలవరపురనివాసుడగు సరసముగ కోటయా
ఖ్యుని సంరక్షించినశ్రీ ॥ ఇం ॥

(ఇందిరామనోహరా) మాదిరి కాంబోజి (ఆది)

ఇందిరా దేవి శ్రీ చందలూరు పురమునందు వెల
శినట్టి ॥ యిం ॥

అందముగను ప్రతిభృగువారంబున పొందుగభక్తూలె
ల్లా సుందరమగు సుమములనెల్ల ముదముగనుదెచ్చి పూజిం
తురమ్మ ॥ ఇం ॥

అమరులు అసురులు అంబుధి దరువగ అందుదయించి
నజననీ హరియురమున చేరినతరుణి సుమశరునిజననీ కమలదళ
నయని ॥ యిం ॥

శ్రీరమామణి శిష్టరక్షణి నారాయణి హరిరాణి నారదాదిమునులా స్మరణి కరివరదుపత్ని ననుగన్నతల్లి । ఇం ।

లాలితంబుగా పోలవరంబున బాలానివశించియున్న పోలవరం కోటయాఖ్యు పాలించినట్టి పరమకళ్యాణి । ఇం ।

(రామాగుణధామా) మాదిరి (చాపు) ౧౦

అమ్మా శ్రీశేషశయనుకొమ్మా కాయజునిగన్నఅమ్మా శ్రీమహాలక్ష్మమ్మా ॥ అ ॥

పద్మసంభవి వో పాపసంహారి పరబ్రహ్మస్వరూపిణి భక్తితో నేపూజించెద ॥ ॥

మాలెమొల్లలు సన్నజాజులు కొల్లలుగ దెచ్చియును కోర్కెతో నే పూజించెద ॥ అ ॥

ఇందిరాదేవి చందలూరిపురమున అందముగ వెలశిన నిన్నాశ్రయించి పూజించెద ॥ అ ॥

(పై పాటమాదిరి) (౧౧)

అంబాజగదాంబా దుర్గాంబా జ్ఞానాంబా లలితాంబా శ్రీమంగళాంబా ॥ అ ॥

కంబుకంధరి ఓకలుషసంహారి శంభురాణి శార్వాణి శారదశ్రీ శ్యామలాంబ ॥ అ ॥

కాత్యాయని కౌమారి గౌరీ కాళికా పరమేశ్వరి కనకదుర్గా కళ్యాణి ॥ అం ॥

భక్తపోషణి శక్తిస్వరూపిణి భండాసురమర్దనివో బాల త్రిపురసుందరీ ॥ అ ॥

మంగళాగౌరి మహేశ్వరి శాంకరీ అంగజహరు అర్ధాంగి ఆదిపుత్రి ఆర్తరక్షణి। అం।

సలలిత [illegible] గా [illegible] కరాంబుజా [illegible]
నకరా [illegible] [illegible] ప్రా॥ [illegible]

[illegible]

[illegible] లని [illegible] వా॥
అంబుజ [illegible] హంస [illegible] కం [illegible]
ము [illegible] ॥ వా॥
[illegible] జని [illegible]
కదలకుండ [illegible] ॥ వా॥
[illegible] శ్రీ [illegible]
డుని [illegible] వసతి ॥ వా॥

([illegible]) ([illegible])

[illegible] మహా [illegible]
[illegible] ॥ అ॥
[illegible] లని [illegible] నెమ్మి [illegible] ప్రా [illegible]
రక్షించుమమ్మ [illegible] జెన్నరి॥ అ॥
శ్రీ [illegible] ఓ [illegible] నాద [illegible]
[illegible] ॥ అ॥
చంద్రసోదరీ ఓ ఇందిరాదేవి [illegible] లూను [illegible] నుగ
అంద [illegible] ॥ అ॥

([illegible] పాడుమాది) ([illegible])

శక్తి స్వాహా [illegible] పతిజనని [illegible] శక్తి [illegible] యస॥ శ
[illegible] జనని శక్తి [illegible] ధ్యానించెద నం
[illegible] ॥

హరియురంబున స్థిరముగనుండు పరమపావని సురల పోషణీ పంచబాణుని గన్నతల్లీ। శ॥

కలువలపిప్రియునీ చెలియలభువినీ వెలశితివీ చల్లావారి నిలయమున చందలూరిలో॥ శ॥

లాలితంబునా పోలవరమునా చాలగకోటయ్యాఖ్యుని పాలనజేసినతల్లీ ॥ శ ॥

(మంగళందశావతారునకు] మాదిరి (౧౫) (ఆది) (కాంభోజి)

శ్రీరమామణి హారతిదెనోన మా శ్రీమన్నారాయణి!।శ్రీ

సాగాసనమైన చందలూరి పురమునందు భృగువార ముభక్తులచే వైభావంబుగా కోరీపూజాలం దివేగాసూరి జనం బూలకెల్ల కోరనట్టికోర్కెలెల్లకొనసాగించు చున్నట్టివో ॥ శ్రీ॥

సురపతీరాజ్యము పోయీా హరిని ప్రార్థనజేయగానె అంబుధిదరువండి అమృతంబు కొరకన వారాలాగున దరచు చుండ వారాశిలో జననామంది వారికిసిరులిచ్చి శ్రీహరియుర స్థలంబునచేరినట్టి ॥ శ్రీ ॥

కలువలాబాంధవుని సోదరిగంగా భవానిజనని కలుము లొసగునట్టి ఓకంబుకంధరీ యిలపోలవరం కోటయ్యాఖ్యచే వేడ్కతో పూజాలనంది కల్కికోరిన వరములొసగిన కళ్యాణి వోకమలదళాక్షీ ॥ శ్రీ ॥

(జయమంగళమని పాడరెసారసాక్షులు) కాభోజి (ఆది] (౧౬)

జలరాశీతనయా జయహారాతిచ్చెదా కలువారేకులబోలు కనులానుగలతల్లీ ॥ జ ॥

సోమానిసోదారి ప్రేమహాజూడుమా కామానిజనని శ్రీకళ్యాణి కమలాక్షీ ॥ జ ॥

శ్రీహరియురమునందున జేరియుంటివి అహర్నిశంబులు
ని॥ అమ్మానేపూజించెద ॥ జ ॥

ఇందిరాదేవిరో చందలూరిలో పొందుగ వెలశీ భక్తుల
బ్రోచినమహాలక్ష్మమ్మా ॥ జ ॥

(హారతీగానుము శ్రీరమణా) మాదిరి (ఆది) (౧౭)

మంగాళామనుచు బాడరే అంగానల్గూడి అందరు
రంగుగ శ్రీమహాలక్ష్మమ్మకూ రాజితముగ పూజజేసి జయా॥ మం॥

వనజాక్షులందరూగూడి కనకంపుపళ్లెంబులతో ఘన
మైనా హారతివ్వారే కనకచేలుని కాంతకూ జయ॥ మం॥

తామూరాకమలమందునా ప్రేమాతో నిలచియుండెడూ
సోమూనిసోదరికీ వేగసుమములతో పూజించియునుజయా॥ మం॥

ధరచందలూరి పురమూన కరుణాతో వెలసియునువేగా మరి
మరి సుజనులను బ్రోచూ మహాలక్ష్మమ్మా జననికీ జయా॥ మం॥

(మంగళహారతి మాధవదేవా) మాదిరి (౧౮) ఆట.

వందనమునీకు యిందిరదేవి
కందర్పజనని ఓ కమలదళాక్షీ ॥ వం॥
జలజసంభవు జనని అలినీలవేణీ
కలుషములోనగుతల్లీ ఖలులసంహారీ ॥ వం ॥
చంద్రుని సోదరి శంఖుచక్రధరీ
మందరధరునీసతీ సుందరవదనీ ॥ వం ॥
దాసులపోషణి దనుజసంహారిణి
వాసిగచందలూరు వాసినిమహాలక్ష్మమ్మా ॥ వం ॥

(సోదరానాసీతా మాదిరి) (౧౯) ఆట.

మహాలక్ష్మిజననిని మనముపూజించుదము యిహపర

సౌఖ్యము లిచ్చునువేగమే ॥ మ ॥

భార్గవవారమున భక్తితో పూజాసేయా స్వర్గసౌఖ్యము లిచ్చు సుమశరుజననైనా శ్రీ ॥ మ ॥

కోరినకోర్కెలు కొదువలేకుండను కొనసాగించును లోక జననైనా శ్రీ ॥ మ ॥

చందలూరీ పురమందున వెలశేను అందరము పూజింతాము చంద్రునిసోదారైనా శ్రీ ॥ మ ॥

(శీరఘురామా. మాదిరి) (౨౦) ఆట.

చందలూరీ పురమందున వెలశిన
యిందిరాదేవినా వందనములుగొను ॥ చం ॥

దాసులపాలిటి దైవమానీవని
ఆసించియునే దోసిలొగ్గితి తల్లీ ॥ చం ॥

దురితములను జేసి దరిగాంచనైతిని
కరుణించిబ్రోవవె కనకాంబరుసతి ॥ చం ॥

దిక్కునీవే నా దీనతబాపియు
గ్రక్కునబ్రోవవే పక్కివాహనురాణి ॥ చం ॥

చెడుకోరికలతో మిడుకుచునుంటిని
నడచియువాని నీయెడనను బ్రోవావే ॥ చం ॥

(అమ్మామమ్మారక్షించావమ్మాఅఖిలాండేశ్వరి) మా॥౨౧ ఆ॥

అమ్మామమ్మారక్షించావమ్మా శ్రీవిష్ణూమూర్తి కొమ్మా శ్రీ మహాలక్ష్మమ్మా సమ్మతినీచరణంబులు ఎప్పుడు నెమ్మతిగా మది దలచుచునుండు సమ్మతించి మము సరగునబ్రోవుము యిమ్మహి వెలశిన యిందిరదేవీ ॥ అ ॥

సురలసురులువార్ధి దరువగాను పరిపూరాకళలచె సరగూన

జననమందినీవూ పురగశయనుని పురమున జేరి పరమభక్తులను పాలన జేయూ పరమపావనీ వరలక్ష్మమ్మా ॥ అ ॥

అందాముగాను నీయిలా చందలూరిపుర మందూ వెలశినా బంగరుబొమ్మా సందేహించక సరగునబ్రోవుము ముందుగ వెలశిన మురహారిరాణి ఎందుకింత జాగేల జేసెదవు ॥ అ ॥

(మహాలక్ష్మమ్మా మముమరుకబ్రోవుము) మాదిరి ౨౨
హిందూస్తాని టపా. ఆట

పాలవారాశిలోపలను జన్మించిన పావానీ శ్రీ యిందిరా వాలాయముగ నీకువందనము జేదను లోలాక్షి కమలాక్షిలోక మాతావునీవు ॥ పా ॥

సనకసనందవాది సన్మునిపుంగవుల్ సరగున గొలిచెదరూ ఘనవేణీనను మనుపుముదయతో కనక చేలునీకాంతా క్షీరమా॥

సారసాక్షినిను కోరివిప్రులెల్ల చేరిపూజంచెదరుమారూనిజనని మమ్ములబ్రోవుము మారుమాటలేలా మహాలక్ష్మమ్మా ॥ పా ॥

చంద్రునిసోదరి యిందిరదేవి పొందుగనినుదలతూ చందలూరి పుర మందున వెలసిన సుందరాంగివో సూరిజనావని ॥ పా ॥

(శ్రీ రఘురామా) మాదిరి (౨౩) హంసధ్వనిరాగం. ఆట.

మన్మథుగన్నమ్మా శ్రీమహాలక్ష్మమ్మా విన్నపమినుమమ్మా మన్నింపుమమ్మా ॥ మ ॥

భక్తులపోషణి ముక్తిప్రదాయని శక్తిస్వరూపిణి శారదపతి జనని ॥ మ ॥

క్షీరసాగరపుత్రి శృంగారగాత్రి సారసనేత్రి సజ్జనస్తోత్రి ॥ మ ॥

అందముగాను చందలూరునను ఇందిరాచల్లావారిమందిర మునమున్న ॥ మ ॥

శ్రీరాజరాజేశ్వరీ త్రిపురసుందారీ ॥ శ్రీ ॥ వారిజముఖి చందాలూరిపురంబూనా। కోరి వెలశి భక్తాల కోర్కెలొసగు ॥ శ్రీ ॥ భక్తాలు నినుగూర్చి భార్గవారంబున శక్తికొలది పూజా జేతురమ్మా ॥ శ్రీ ॥ సారసలోచాని సాధూజనావని నేరామెంచక బ్రోవుమా నీరజపాణీ ॥ శ్రీ ॥ లాలీతంబుగనిల పోలవరంబున పోలవరం కోటయ్యాఖ్య బ్రోవుము జననీ ॥ శ్రీ ॥

అమ్మా నా మొరనువినుమమ్మా సుమశరునిగన్నయమ్మా ఓ శ్రీమహాలక్ష్మమ్మా ॥ ఇమ్మహి చందలూరిపురమ్మున చల్లా వారి గృహమ్మున వెలశి భక్తులనాదరించు కల్పవల్లి ॥ అ ॥ మత్యాలమందిరమున రత్నాశింహాసనమున। నేత్రానందముగ నున్న సత్యస్వరూపిణివో ॥ అ ॥ సారసముఖియపుడు లక్ష్మీ నారాయణగారివాక్యన జేరి భక్తవరులకెల్ల కోరినకోర్కెల నొసంగు ॥ అ ॥ అసురగురువాసరమున కుసుమములుదెచ్చి యును వసుధజనులు పూజసేయ వాంఛితముల నొసగునట్టి ॥ అ ॥ లాలితముగ యిలను శ్రీ పోలవరమునందునున్న పోలవరంకోట య్యాఖ్యచాలదయతో బ్రోచిన ॥ అ ॥

(గోపాల బాలా హరే గోపికలోల) మాదిరి. కన్నడ. చాపు.

దేవాది దేవూసఖి భావజుజనని ॥ దేవా ॥ సేవా జేసెద నమ్మ బ్రోవా సంశయమేలా పావాని శ్రీ యిందిరా । పాప సంహారి ॥ దేవా ॥

సుందర వదనీగో విందూయురస్థల మందువసించుతల్లి మామ మామ సతీ ॥ దేవా ॥

భక్తాలపోషణి శక్తిస్వరూపిణీ భుక్తిముక్తి ప్రదాయినీ భువన మోహిని ॥ దేవా ॥

చందలూరిపుర మందూ చల్లావారి మందిరమున నున్న మహాలక్ష్మమ్మ ॥ దేవా ॥

బువ్వబంతి పాటలు.

(రారేచూతాము సీతా) మాదిరి (సురట) (ఆది] (౨౮)

అందారురండిచూతాము యిందిరాశ్రీహరి బువ్వము బృందారకావరు లందారరు దెంచిరిచూడగ ॥ అ ॥

సనకసనందనాది సన్మునిపుంగవులందరు ఘనముగా గూర్చుండిరట కమవేట్కతో బంతులుదీరి చక్కాతరముగా నన్నీ జేశిరి కూరగాయలు అప్పడములు వడియములు అతిరసములు వడ్డింతురు ॥ అ ॥

పున్నాతమైన బియ్యాకన్నమే వడ్డించిరీ యెన్నెన్ని పిండివంటలెన్నా తరముగాదహాహా ॥ అ ॥

భాసురంబుగాను భూసూర కాంతలెల్ల వాశిమీరగ నొక్కవరుస గూర్చుండిరి బాగుగ ॥ అ ॥

చందలూరీ పురమందూన చల్లావారి మందిరము ననున్న మహాలక్ష్మీ మాధవుజూడా ॥ అ ॥

[జానకిదేవిరాఘువులబువ్వము) మాదిరి (కళ్యా) (ఆట) (౨౯)

ఇందిరదేవీ హరిసుందరమగు బువ్వము అందారురండి చూతము ఇందూధరుడుముని బృందాముతోడాను సుందారీ మణులార పరమానందముగ వెంచేతురటమన ॥ ఇ ॥

హెచ్చైనటువంటి పచ్చలపందిళ్లు యిచ్చటవేయించిరీ స్వచ్ఛమాముత్యాలు తెచ్చితోరణములు ముచ్చటాగనుగట్టినారు వచ్చిచూడు డెల్లజనులు ॥ ఇ ॥

కందచాము పెండలము కాకరగాయలు కందిపప్పా

జేసిరీ యెందుజూడగలేదు యిందున్నకూరాలు సుందరంబగు సన్నబియ్యపన్నమిందు తయారుచేసిరీ ॥ ౩ ॥

లడ్డుజిలేబి మంచివిడ్డైనకుడుములు లావైనపూర్ణములూ వడ్డనచేసిరీ వడియాములప్పడముల్ అడ్డులేక తిన్నన్నివారల కన్ని వేతురు అందముగ మాంసక్షీరాన్నముమరి గారెలతిరసా లు సారామాహారాళిగలు కోరినవారికీ కోరినన్ని వేసి పారవారం బుగను ఆవులపెరుగు వడ్డనజేతురటమ్మన ॥ ౧౦॥

చందాలూరీ పురామందూ చల్లావారీ మందిరమున నున్నా చంద్రుసోదరీ విష్ణూవిందూ జూచుటాకూ ముందూ భక్తా గ్రిసరూలు ఇందు జేరిరి సుందరముగా ॥ ౩౦ ॥

కంభోజిరాగము ఆదితాళము॥ (మహానివేదనపాట) (౨౬)
(ఆది) (ఇందిరా మనోహరా) మాదిరి

ఆరాగించుమా అమ్మా శ్రీమహాలక్ష్మమ్మ॥

తారలపతి సోదరియైవె గొనుమా నారికేళ ఫలమూల ఖర్జూరపనస ద్రాక్షాల కోరీకమీర దానిమ్మపండ్లు॥ ఆరా ॥

భార్గవారమున భక్తిమీరగా బాలారేపు మాపునూ పానకమును వడపప్పూనూ పంచశరునిజననివచ్చి ద్రాక్ష యును ॥ ఆ ॥

పాయసమును వంటకమును పరమాపావని ఆతిరసము లునూ పాలకడలిపట్టి దధియూనూ కాయజునిజనని కమలా ఫలముల ॥ ఆ ॥

సలలితముగ చందలూరిపురమున చల్లావారిగృహాము ననూ వెలసిననలువాజననీ జలజాక్షీ నారింజ జామపండ్ల ॥ నా॥

[శ్రీరామచంద్రిలాలి మాదిరి (ఆరభి) (రూ] (౨౭)

శ్రీరమారమణిలాలి మమ్మేలు శృంగారగాత్రిలాలి సారసానేత్రిలాలి అనియిట్లు సాధులూచేరులాలి ॥ శ్రీ ॥

సురలసురులంత జేరి వారాశితరుచు చుండగనప్పుడు సరగునను వుదయించియు హరియురంబున జేరిపట్టితల్లి । శ్రీ ॥

ధరకలియుగంబందునా మూఢనరులకు దారిజూపదలచి కరుణతో చందలూరు పురమందు వెలశితివి పరమేశ్వరి॥శ్రీ॥

చల్లావారి గృహంబున పల్లవాధరి భృగువారంబునా కొల్లగాభక్తవరులా కోర్కెలు కొనసాగించు దేవి ॥ శ్రీ ॥

లాలిపాట.

లాలిశ్రీకమలాంబా లాలిజ్ఞానప్రసూనాంబా పాలాకడలిపుత్రీ పవ్వళించావమ్మా ॥ లా ॥

వారిజముఖిశుక్రవారముపూజ గావలెనా ॥ శుక్ర ॥ దారిద్ర్యనాశనీ దసునమేగావలెనా ॥ లా ॥

పంకాజాసని నీకుకుంకుమ పూజగావలెనా॥నీకు॥ శాంకారీ దుర్గ మొగలీచెండ్లు గావలెనా ॥ లా ॥

లోకామాతానీకు అకూపూజగావలెనా ॥ నీకు ॥ పాకారివందనీ నీకుమల్లెలుగావలెనా ॥ లా ॥

యిహపరసౌఖ్యములిచ్చు మహాలక్ష్మమ్మాజననీ ॥ శ్రీ ॥ సహస్రనామముపూజా సాధురక్షిణి గావలెనా ॥ లా ॥

కాళీకాంబానారీ కేళిఫలములేగావలెనా ॥ నారి ॥ బాలాత్రిపురాసుందరి పానకంగావలెనా ॥ లా ॥

ధారుణిలో చందలూరి పురంబూనా ॥ చం । కోరివెలశీన తల్లి కుసుమములె గావలెనా ॥ లా ॥

లాలితంబుగనీలా పోలావరంబునా । ఇల ॥ పోలవరంకోట
య్యాఖ్యుబోి్రచి రావలెనా ॥ లా ॥

మొదటిలాలిపాట చివరచరణం యిది చదువ వలెను.

పోలవరపురమందున వసియించు పోలవరనికోటయ్యా
చాలదయతో బోి్రవుమా కనులిచ్చి జలజసంభవుని జననీ శ్రీ।

మేలుకొలుపు. (౨౮) భూపాళం ఆటతాళం

చందలూరీపురమందూ చల్లావారీమందిరావాశీనీ మే
లుకో మందారధరుపత్నీ మమునేలుటకు శ్రీమహాలక్ష్మమ్మా
నిద్రామేలుకో ॥ తల్లిమేలుకో॥

ఇంకుశేఖరుడర విందాసంభవులు యిందువచ్చున్నారు
మేలుకో ఇంద్రాదిసురముని బృందామరుదెంచానుఇందిరాదే
వీ మెలుకో ॥ అమ్మామేలుకో ॥

సనకసనందనాది సన్మునిపుంగవులు సరగూనవచ్చిరి మే
లూకోఘనమూగావారీచే మూనసపూజలందాసునాశరుని జ
ననిమేలుకో ॥ తల్లీమేలుకో ॥

భార్గవారంబని భక్తావరులెల్లారు బహుగావచ్చిరి మే
లుకో స్వర్గాసౌఖ్యములివ్వా దుర్గావందితుసఖి సత్వరంబుగని
ద్రామేలుకో ॥అమ్మామేలుకో ॥

ఖ్యాతీగాపోలవరం కోటయ్యాఖ్యుడొచ్చే మాతావేగ
నిద్రామేలుకో తాతాతల్లీ నేత్రద్వయము నొసంగానుతల్లీతల్లీ
నిద్రామేలుకో ।

యాలలు. (౨౯)

చందాలూరీ పురమూనందూ అందామూగా వెలశిన
నట్టి మందరధరుడగు శ్రీహరిరాణివో శ్రీమహాలక్ష్మమ్మా
ముందుగానే వందానంబిడెదా ।

రాగ ద్వేషాములనెల్లా రాలగొట్టి రాజేశ్వారి భాగుగా నే పూజించేదాను వోవో మహాలక్ష్మమ్మా జగదాధారి భుజ గశయనుసఖి ॥

అష్టామదమూ లంటనివ్వాకు యిష్టామూతో ధ్యానిం చేదాను స్పష్టమూగా నిష్టాతోడాను వో వో. మహాలక్ష్మమ్మా సృష్టిస్థితి లయకారిణివమ్మా ॥

లాలితంబుగాను యిలలో పోలాపరమూనందూనున్నా పోలవరం కోటయ్యాఖ్యునకూ వో వో మహాలక్ష్మమ్మా చాలదయతో కనులానీయూమూ ॥

హిందూస్తాని (త్రిపుట) మంగళహారతి (3)

శ్రీ మహాలక్ష్మమ్మ ఆశ్రితజనాపోషిణీ శ్రీమహావిష్ణు మూర్తి ప్రియసఖి కాముని జనని బహుకరుణగలతల్లి శ్రీకమ లదళనేత్రి ఓకమలాలయా ॥ జయమంగళంనిత్య శుభమంగళం॥

క్షీరాబ్ధితనయనిను సారెకుస్మరణ జేయచేకురావు పాప ములెవ్వుడూ కోరినిను పూజించెనూరి జనములకెల్ల చేరిసక లైశ్వర్యములనిత్తువూ ॥ జ ॥

ఖ్యాతిగానీపూజ మాతరోచేసిన భూతలంబునగలాపు ణ్యులకునూ భూతప్రేతపిశాచశాకినీ డాకినుల్ చెదరిపోవును శ్రీమహాలక్ష్మమ్మరో ॥ జ ॥

దుష్టజనములనెల్ల శిక్షించుతల్లిరో శిష్టజనములబోచు శ్రీమహాలక్ష్మిరో యిష్టముగనీవు మాయిలవేల్పువై యుండి స్వ ష్టముగబోప్రుము సొంపుమీర ॥ జ ॥

చంద్రకాంతాపూలు అందముగ జాజులు ముందుగానీ పూజకిందు దెత్తూ చంద్రునిసోదరీ పొందుగానీకు నేపూజ జేసెదనమ్మ పుష్పబోణి ॥ జ ॥

కలువరేకులబోలుకనులు గలతల్లిరో కమలముఖినీపూజ కదు వేడ్కతో మల్లెమొల్లలు దెచ్చియును పూజజేసేము మాకోర్కెదీర్చు మహాలక్ష్మమ్మరో ॥ జ ॥

వడపప్పా పానకం వప్పు గానీకును వనజాక్షి జేసెదరు వనితలంతా కడువడి నారికేళఫలంబులూనీకు కర్పూరపు హారతులు కాంతలిత్తురా ॥ జ ॥

పొందుగా ప్రతి శుక్రవారంబునందు నింపొందగానీభక్తులందరూను అందముగ చందలూరి పురమునను వేగయిందిరా దేవిరో ఎప్పుడునత్రూ ॥ జ ॥

గద్య

ఇది శ్రీవత్సస గోత్రోద్భవ స్వలక్ష్మయ్యా నామధేయ పౌత్రికోటయ్య నామధేయ పుత్రిసుందర వెంకట శేషాచలపతిరావు నామధేయ ప్రణీతంబైన శ్రీచందలూరు మహాలక్ష్మమ్మగారి కందపద్యములు, పూజావిధానసీసమాలిక, పంచరత్నములు, కీర్తనలు, పాటలు, వగయిరాలుగల శతకముసంపూర్ణము. చందలూరు మహాలక్ష్మమ్మార్పణమస్తు.